# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 22-12-2025** సమయం : **6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **వికసిత భారత్– గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు.**

2. **మేడారం మహా జాతర వచ్చే నెల 28వ తేదీ నుంచి 31 వరకూ నిర్వహించనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు.**

3. **వచ్చే జూన్ నెలాఖరుకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు.**

4. **విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రభుత్వం పెంపొందిస్తోందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.**

5. **ప్రపంచ ప్రసిద్ధి గాంచిన భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ఈరోజు.**

=============================

వికసిత భారత్– గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న ఆమోదం తెలిపారు. ఈ బిల్లుకు కొద్ది రోజుల కిందట జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది. గ్రామీణ పేదలకు ఏడాదికి చట్టబద్ధమైన వేతన ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు కొత్త ఈ చట్టం పెంచుతుంది. గ్రామీణ ఉపాధి విధానంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పేర్కొంది. సాధికారత, సమ్మిళిత వృద్ధి, అభివృద్ధి కార్యక్రమాల ఏకీకరణ, సంతృప్తి స్థాయి ఆధారిత సేవలను అందించడం ఈ చట్టం లక్ష్యంగా ఉందని వెల్లడించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో ఈ కొత్త చట్టం అమలులోకి రానుందని పేర్కొంది.

-----------------------------

తెలంగాణలోని ములుగు జిల్లాలో జరిగే మేడారం మహా జాతర వచ్చే నెల 28వ తేదీ నుంచి 31వరకూ నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో నిన్న నిర్వహించిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు హాజరయ్యారు.

-----------------------------

వచ్చే జూన్ నెలాఖరుకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక

శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా మండపేట మున్సిపాలిటీలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను మంత్రి నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించారని నారాయణ తెలిపారు.

-------------------------

హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో నిన్న సాయంత్రం 'ఎట్ హెూం' కార్యక్రమం నిర్వహించారు. శీతాకాల విడిది కోసం ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, తన పర్యటన ముగింపు సందర్భంగా తేనీటి విందుతో ఆతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దనసరి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

-------------------------

విద్యార్థుల్లో సృజనాత్మకతను కూటమి ప్రభుత్వం పెంపొందిస్తోందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలను నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్, కుసుమ్, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..

వాయిస్..30 సెకన్లు

-------------------------

వచ్చే వంద ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు నగరానికి తాగునీటి సమస్య లేకండా 370 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో కృష్ణా జలాలను తరలించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నగరంలో 35 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రిజర్వాయర్లకు ఆయన నిన్న శంఖుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..

వాయిస్.. 30

-------------------------

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ఈరోజు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి ఆయన చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు. 1887 డిసెంబర్ 22వ తేదీన తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో అసాధారణ ప్రతిభ చూపి, ఎంతో విలువైన సిద్ధాంతాలను ప్రతిపాదించారు.

-------------------------

దేశ ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ – సిఇసి జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారులతో సమావేశాన్ని సిఇసి నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోనూ ప్రత్యేక సమగ్ర సవరణ–సర్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాల్లో లోపాలను సరిచేయడానికే సర్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో 12 రాష్ట్రాల్లో సర్ కొనసాగుతోందని, భవిష్యత్తులో మిగతా రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో సర్‌ను అందరం కలిసి విజయవంతం చేద్దామని బూత్ స్థాయి అధికారులకు సిఇసి పిలుపునిచ్చారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 129వ సంచిక ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు 26వ తేదీ వరకు పంపవచ్చు.

---------------------------

విశాఖపట్నం వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టీ20 క్రికెట్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు విజయం సాధించింది. దీంతో భారత్ 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత జట్టు తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు మాత్రమే చేయగలిగింది. 122 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ సిరీస్‌లో 2వ మ్యాచ్ ఈ నెల 26వ తేదీన తిరువనంతపురంలో జరుగనుంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతిలోని భారత వాతావరణం కేంద్రం పేర్కొంది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తాల్లో ఈరోజు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణం కేంద్రం అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ...

వాయిస్.. 17 సెకన్లు

మరోవైపు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత కొనసాగుతుంది. ఏజన్సీ, ఇతర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల నుంచి 12 డిగ్రీలలోపు నమోదవుతున్నాయి.

=====================